


www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 107 — రంగారెడ్డి — ఆదివారం 13 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ


## వినాయక మండపాలకు
## ఉచిత విద్యుత్

● నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద ఏర్పాట్లు ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం ● గణేశ్ ఉత్సవాలపై రేవంత్ రెడ్డి సమీక్ష



వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మిగతా2లో...



## ఉత్సాహంగా బీఆర్ఎస్
## మాక్ అసెంబ్లీ

సర్కారుపై విమర్శలు, చురకలు, జోకులు
ఉత్సాహంగా బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ
సీఎం పాత్రలో తలసాని
మంత్రి ఉత్తమ్ పాత్రలో పల్లా
రెవెన్యూ మంత్రి పొంగులేటిని ఇమిటేట్ చేసిన గంగుల

శాసనసభ నుంచి సస్పెండైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు పోటీగా మాక్ అసెంబ్లీని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం లోపాలను, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రధానంగా మాక్ అసెంబ్లీ ఫోకస్ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, భారీనీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష్యంగా ఇది సాగింది. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మిగతా2లో...

## 'ఢిల్లీ డిక్లరేషన్'కు
## ఆమోదముద్ర

● బ్రిక్స్ దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం ● డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ ● పహల్గామ్ దాడిని ఖండిస్తూ బ్రిక్స్ ప్రకటన ● ప్రధాని నరేంద్ర మోదీ దౌత్య విజయం ● భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు ● ఘనంగా ప్రారంభమైన బ్రిక్స్ సమావేశాలు ● పుతిన్, జిన్‌పింగ్ లకు మోదీ ఘన స్వాగతం




భారత రాజధాని న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక భారత్ మం డపం వేదికగా 18వ బ్రిక్స్ సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది. సమావేశంలో న్యూ దిల్లీ డిక్లరేషన్ 2026కు బ్రిక్స్ కూటమిలోని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. బ్రిక్స్ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన భారత్‌కు ఇది అతిపెద్ద దౌత్య విజయం అని చెప్పొచ్చు. మిగతా2లో...

## సుద్దాల అశోక్ తేజకు 'తెలంగాణ తెలుగు తేజం' పురస్కారం



2లో

## అందుబాటులోకి
## హైడ్రా అధికారిక పోర్టల్

ఒకే వేదికపై పౌర సేవల సమాచారం
వెబ్‌సైట్‌ను ప్రారంభించిన కమిషనర్ ఏవీ రంగనాథ్



హైడ్రా అందిస్తున్న సేవల వివరాలతో పాటు కార్యకలాపాల సమాచారాన్ని ఒకే వేదికపై తెలుసుకునేలా అధికారిక పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం అధికారిక వెబ్‌సైట్ (https://hydraa.telangana.gov.in/) ప్రారంభించారు. హైడ్రాకు సంబంధించిన వివిధ సేవలు, అధికార పరిధి, చెరువుల హద్దులు, కాలువల వివరాలు, ప్రభుత్వ భూములు, విపత్తు నిర్వహణ సమాచారం, క్షేత్రస్థాయి కార్యకలాపాలను పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చు. పోర్టల్‌లో మిగతా2లో...

## రాష్ట్రవ్యాప్తంగా మరో వారం
## రోజుల పాటు వర్షాలు



తెలంగాణలో వర్షాల ఉద్ధృతి ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ హెచ్చరికలు జారీ చేసింది.ముఖ్యంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోనూ మిగతా2లో...

## దసరాకు కొత్త
## పింఛన్ల పంపిణీ

● తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం ● కొత్తగా 2.50 లక్షల నూతన పింఛన్లు ● ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ



తెలంగాణలో కొత్త పించన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి శుభవార్త. కొత్త పింఛన్ల పంపిణీకి రేవంత్ సర్కార్ ముహూర్తం ఖారారు చేసింది. దసరా కానుకగా కొత్త పింఛన్లను అందించనుంది. కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల నూతన పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అర్హుల నుంచి దరఖాస్తులు మిగతా2లో...

## సింఎం రేవంత్‌రెడ్డి అవినీతిని
## బయటపెడతా...

- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అవినీతి సామ్రాట్.. బ్లాక్ మెయిలర్ల సంఘం అధ్యక్షుడు అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మిగతా2లో...

## ఆదిలాబాద్ విమానాశ్రయ
## పనులు వేగవంతం

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
- రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో భేటీ



2లో

# గ్రాడ్యుయేషన్ డే వేల

## సింధు కు అభినందనలు తెలిపిన - డాక్టర్ రమేష్ సాగర్

-భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని మనస్ఫూర్తిగా అభినందన.!

- భగీరథ వారసురాలిగా పట్టుదలతో ఉన్నత విదేశీ విద్య అభ్యసించిన- గొల్లూరి సింధుజ

**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రాపర్టీస్ అడ్వైజర్, సీనియర్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్– మంజుల ద్వితీయ కుమార్తె గొల్లూరి సింధుజ పేద మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఉన్నత లక్ష్యంతో తన బాబాయ్ డాక్టర్ రమేష్ సాగర్ ని ఆదర్శంగా తీసుకుని నేడు లండన్ యూనివర్సిటీలో తన లక్ష్యాన్ని చేరుకుంది



### అంకితభావంతో నువ్వు సాధించిన ఈ అచీవ్‌మెంట్‌కు గర్వపడుతున్నాను



మా సింధుజ ఎన్నో ఆశలు, ఆ లోచనలతో ఉన్నత శిఖరాల ను అధిరోహించడానికి, తనతో పాటు, తనతల్లిదం డ్రుల ఆశయాలను నిలబెట్టడా నికి ఖం డాంతరాలు దా టి ఉన్నత వి ద్యను పూర్తి చేసిన సింధుజ కు అభి నం దనలు తెలిపిన భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్, ప్రతి ష్టాత్మకమైన లండన్ ఈస్ట్ యూ నివర్సిటీ నుం చి డిగ్రీ పట్టా అందుకున్న సందర్భాన డాక్టర్ రమే ష్ సాగర్ మాట్లాడు తూ పట్టుదల, అం కితభావంతో నువ్వు సా ధించిన ఈ అచీవ్‌మె ం ట్‌కు గర్వపడుతున్నాను అంటూ గొల్లూరి సింధుజ కు అభి నందనలు తె లు పుతూభవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని సిం ధుని మనస్ఫూర్తిగా అభినందించారు.

–భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్

# మల్కాజ్గిరి నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

-గౌతమ్ నగర్‌పై 'హస్తం' గురి..

- మైనంపల్లి మాస్టర్ ప్లాన్!



**వార్త మిర్రర్, మల్కాజిగిరి :** మల్కాజిగిరి మున్సిపల్ సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్‌పై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రానున్న కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డివిజన్‌లో పార్టీ బలోపేతంపై మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కసరత్తు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. గౌతమ్ నగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.ఇందులో భాగంగా డివిజన్‌లో వివిధ రంగాల్లో ప్రభావం ఉన్న నాయకులు,వ్యాపారవేత్తలు, సీనియర్ నేతలతో మంతనాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. మైనంపల్లి ఆధ్వర్యంలో గౌతమ్ నగర్‌కు చెందిన ఠాగూర్ అరుణ్ సింగ్‌తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

**అవకాశమిస్తే గెలిచి కానుకగా ఇస్తా:ఠాగూర్ అరుణ్ సింగ్**

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే గౌతమ్ నగర్ డివిజన్ నుంచి పోటీ చేసి విజయం సాధించి, ఆ విజయాన్ని మైనంపల్లి హనుమం తరావుకు కానుకగా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఠాగూర్ అరుణ్ సింగ్ తన సన్నిహితుల వద్ద పేర్కొన్నట్లు సమాచారం. దీంతో గౌతమ్ నగర్‌లో రాబోయే ఎన్నికలపై రాజకీయ ఆసక్తి మరింత పెరిగింది.కాంగ్రెస్ పాలనపై ప్రశంసలు మంగళవారం తన కార్యాలయంలో నిర్వహించిన సన్నిహితుల సమావేశంలో అరుణ్ సింగ్ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ప్రశంసలు కురిపి ంచినట్లు తెలిసింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని ఆయన పేర్కొన్నట్లు సమాచారం.మల్కాజిగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పలు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మైనంపల్లి హనుమంతరావు విశేషంగా కృషి చేశారని అరుణ్ సింగ్ పేర్కొన్నట్లు తెలిసింది. గౌతమ్ నగర్, మిర్జాల్‌గూడ డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన వ్యాఖ్యానించారు.

# ఆరోగ్య వంతమైన అమ్మాయి - శక్తి వంతమైన సమాజం.!

- ఆయుష్మాన్ ఆరోగ్య (హెచ్ పి వి) వ్యాక్సిన్ శిబిరం లో పాల్గొన్న- సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్

**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం వద్ద మండల వైద్యాధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక హెచ్ పి వి వ్యాక్సిన్ శిబిరం ఏర్పాటు చేసి 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు కిషోర బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది...ఈ సందర్భంగా పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ... అమ్మాయిలు హెచ్ పి వి వైరస్ బారిన పడి భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా నిరోధించడానికి, 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు బాలికలు ప్రతి ఒక్కరూ ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ లు తీసుకోవాలని, భవిష్యత్తులో ఆరోగ్య వంతమైన జీవితానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు , మరియు గతంలో కూడా మన తాజ్ పూర్ గ్రామ బాలికలకు దాదాపు 15 మందికి స్వంత రవాణా ఖర్చులతో భువనగిరి ఏరియా ఆసుపత్రి లో ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ లు




ఇప్పించామని గుర్తు చేసారు.. అదేవిదంగా తల్లిదండ్రులు పూర్తి అవగాహన తో వారి ఆడపిల్లలకు సూచించిన వయసు పరిమితి లోపు ఈ వ్యాక్సిన్ లు ఇప్పించాలని,మీ పిల్లల ఆరోగ్య వంతమైన జీవితానికి మీ సహకారం ఎంతో అవసరమని సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, మరియు వైద్యాధికారులు కుంటా సురేష్, వైద్య బృందం, ఆశ కార్యకర్త బింగి అరుణ, 14సంవత్సరాలు నిండిన బాలికలు తదితరులు పాల్గొన్నారు

# జగన్నాథ్ పూర్ గ్రామంలో పోషణ మాసాల ఉత్సవాలు...

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 12**

పోషణ మాసం మహోత్సవాలను పురస్కరించుకొని సెప్టెంబర్ 09నుండి అక్టోబర్ 08వరకు నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమాలలో భాగంగా శనివారం రోజున రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ అంగన్వాడీ కేంద్రం లో పోషణ వారోత్సవాలను గ్రామ సర్పంచ్. పరాచ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ లు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహార ల గురించి వివరించారు. అనంతరం పిల్లలు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం పోషక మాస ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ పరాచ శంకర్, ఉప సర్పంచ్. కుర్ర మల్లయ్య, అం గన్వాడీ టీచర్, ప్రభావతి, అంగన్వాడీ ఆయా జయసుధ, రేణుక, జంగుభాయి, పద్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు, తల్లులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.




# శేరిలింగంపల్లి ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు శ్రీ సిద్ధి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు వల్లెపు మాధవరావు. ప్రజల కష్టాలను పారదోలి సుఖ సంతోషాలతో వర్ధిల్లే విధంగా వినాయకుడి ఆశీర్వాదం ఉండాలని, రైతులకు మరియు వ్యాపారవేత్తలకు లాభసాటిగా వ్యాపారం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు

# దేవుడి, దేవాలయాల గౌరవాన్ని కాపాడటమే నిజమైన భక్తి...

-ఎవరి అస్తిత్వాన్ని వారు రక్షించుకుంటూ ఇతరుల అస్తిత్వాన్ని రక్షించడముతోనే వసుదైవ కుటుంబకము సాధ్యం...

- రాయికల్ లో ఘనంగా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర...



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 12** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం శ్రీ లక్ష్మీ పద్మావతి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర ఆలయ అర్చకులు తిరునగరి వేణుగోపాలాచార్య, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, బోడ్డం శ్రీకాంత్ రెడ్డి, కాశవేని రాజేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, బెజ్జారపు నరేందర్, ఉప్పుల చారి, ఎద్దండి రమేష్ రెడ్డి ల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని, లోక కళ్యాణం జరగాలనీ, దేశద్రోహులు, విదేశీ విద్రోహుల నుండి ధర్మం, ధర్మపాలకులు రక్షించబడాలని, శ్రీరామ తత్వం నామము ద్వారా దేశానికి ధర్మానికి రక్షణ కై కొనసాగుతున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర ఆలయంకు చేరుకోవడం అదృష్టమని అన్నారు. మనం ఆరాధించే దేవుడికి, దేవాలయాలకు అగౌరవం కలిగితే గౌరవాన్ని కాపాడటమే నిజమైన భక్తని, ఎవరి అస్తిత్వాన్ని వారు రక్షించుకుంటూ ఇతరుల అస్తిత్వాన్ని రక్షించడముతోనే వసుదైవ కుటుంబకము సాధ్యమని అన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి, కలశంలో శ్రీరామ అనిపిస్తూ అక్షింతలు వేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల ఆహ్వాన వేదిక సంస్థ అవతరణ దినోత్సవ వేడుకలు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 12** గల్ఫ్ కార్మికుల ఆహ్వాన వేదిక సంస్థ స్థాపించి పది సంవత్సరాలు అయిన సందర్భంగా వ్యవస్థ స్థాపకుడు కృష్ణ ఆదేశాల మేరకు సౌదీ అరేబియా లో ఆవతరణ దినోత్సవ సమ్మేళనం జరపడం జరిగింది. దీంట్లో సౌదీ అరేబియా దమ్మామ్ ప్రాంతంలో ఉన్న గల్ఫ్ కార్మికులు చాలామంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించుకొని ఎన్నారై పాలసీ సాధన కోసం పోరాటం చేయాలని చెప్పేసి కొన్ని అంశాల మీదన చర్చించుకోవడం జరిగింది. 500 కోట్ల బడ్జెట్ ఇస్తామని గత ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. ఇప్పుడున్న ప్రభుత్వాన్ని కూడా ప్రశ్నించడం జరుగుతుంది. అయినా కానీ ఎన్నారై పాలసీ అమలవడం లేదు అయినా మా పోరాటం మాత్రం ఆగదు. ప్రతి ఒక్క గల్ఫ్ కార్మికుడు ఆవతరణ దినోత్సవ వేడుకలను కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా సౌ దీలో ఉంటున్న సాటావారిని ఆహ్వానించడం జరిగింది. దమ్మం అధ్యక్షులు అయిన లక్ష్మీనారాయణ ఇతర పెద్దలు పాల్గొనడం జరిగింది

# అంగన్వాడిలో పోషణ మాసాల ఉత్సవాలు...



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 12** పోషణ మాసోత్సవాలను పు రస్కరించుకుని సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న అవగా హన కార్యక్రమాల్లో భాగంగా శనివారం రోజున రాయికల్ పట్టణంలోని మూ డవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషక ఆహారాల గురించి, చిన్న పిల్లలు తీసుకోవలసిన సమతుల్య ఆహారం మరియు దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తోపారపు ప్రశాంతి, అంగన్వాడి టీచర్ బొంగోని సింధూరి, సుమలత, పుష్పలత, గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యంగా.. తర్నాకలో బీజేపీ సేవా కార్యక్రమాలు

**'తర్నాక సేవా--25'లో భాగంగా మరో నాలుగు కార్యక్రమాలు**





**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 12:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల నిరంతర ప్రజాసేవకు స్ఫూర్తిగా తర్నాక డివిజన్‌లో చేపట్టిన 'తర్నాక సేవా--25' కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే 20కి పైగా సేవా కార్యక్రమాలను నిర్వహించిన నిర్వాహకులు శనివారం మరో నాలుగు కార్యక్రమాలను చేపట్టారు. అన్నదానం, మట్టి వినాయక విగ్రహాల పంపిణీ, వినాయక మండపాలకు సహకారం, ప్రజా అవగాహన కార్యక్రమాలను నిర్వహిం చారు. సేవ అనేది ఒకరోజు కార్యక్రమం కాదని, నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యత అని అడ్వకేట్ రామచంద్ర కుమారుడు అన్వీష్ అన్నారు. సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు.ఇప్పటికే 20కి పైగా కార్యక్రమాలను పూర్తి చేశామని, మరో నాలుగు కార్యక్రమాలతో సేవా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామని డా. శ్రీరామ్ వెంకట్ తెలిపారు. 'తర్నాక సేవా--25' కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, ప్రజలతో కలిసి నిరంతరం కొనసాగించే సేవా సంకల్పమని పేర్కొన్నారు.మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవ తమకు స్ఫూర్తి అని, అదే స్ఫూర్తితో తర్నాకలో సేవా కార్యక్రమాలను కొన సాగిస్తూ ప్రజలకు అండగా నిలుస్తామని తర్నాక డివిజన్ అధ్యక్షుడు కంటే కరుణాకర్ తెలిపారు.కార్యక్రమాల్లో అడ్వకేట్ శ్రీనివాస్, సుబ్బారావు, కృష్ణ గౌడ్, దేవ, రాధాకృష్ణ, మోహన్, పవన్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. 'తర్నాక కోసం సేవ--ప్రజల కోసం నిరంతర కృషి' అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని శ్రీరామ్ వెంకట్ తెలిపారు.

# అక్రమంగా లూస్ సిమెంటును బస్తాలలో నింపుతున్న ముఠా అరెస్ట్..

**107 బస్తాల సిమెంటు స్వాధీనం ఇద్దరు వ్యక్తులపై కేసు**



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 12** చౌటుప్పల్ మండల కేంద్రంలోని మారుతి కార్టెక్స్ వెళ్లే దారి పక్కన అక్రమంగా లూస్ సిమెంటును బస్తాలలో నింపుతున్న ముఠా గుట్టును పోలీసులు శనివారం రోజున పట్టుకోవడం జరిగింది.చౌటుప్పల్ సీఐ జి. మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నమ్మదగిన సమాచారం మేరకు మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎస్హెచ్ఓ ఆదేశాల మేరకు ఏఎస్ఐ పి. కరుణాకర్ తంగేడు వనం వద్ద దాడి చేసి, అక్రమంగా బస్తాల్లో నింపుతున్న సుమారు 82 లూస్ సిమెంట్ బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. తూప్రాన్ పేట గ్రామంలో హెడ్ కానిస్టేబుల్ (1226) ఏ. సైదయ్య జరిపిన తనిఖీల్లో మరో 25 అక్రమ సిమెంట్ బస్తాలు పట్టుబడ్డాయి. మొత్తం 107 బస్తాల సిమెంటును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ?ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను విచా రించగా, చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన దేశగోని సుధాకర్ తండ్రి: దానయ్య వయసు 45 చిట్యాలకు చెందిన గుండాల శ్రీను తండ్రి: సోమయ్య వయసు50 గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. నిందితులిద్దరిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు..

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి ఇ.ఎల్.వి భాస్కర్



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 12** నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. శనివారం అయన ఒక ప్రకటనలో మాట్లాడ ుతూ చౌటుప్పల్ మండల పరిధిలోని లక్కారం లోని వివిఆర్ గార్డెన్స్ లో ఇఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19న "మెగా జాబ్ మేళా" నిర్వహి స్తున్నామని తెలిపారు.ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఈ మేళా జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు 70కి పైగా ప్రముఖ కంపెనీలు హాజరై అభ్యర్థులకు నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చే యనున్నాయని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ వంటి ఏ విద్యార్హత కలిగిన యువత హాజరు కావా లని కోరారు. అభ్యర్థులకు ప్రవేశం పూర్తిగా ఉచితమని, ఆసక్తి ఉన్న వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 95508 43338 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు..

# సీతారాం ఏచూరి గారి ఆశయాలను సాధిస్తాం..

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి**



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 12** చౌటుప్పల్ సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గారి రెండవ వర్ధంతి చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని శనివారం రోజున అమరజీవి కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక గొప్ప నాయకుడని, ప్రజల సమస్యలను లోతుగా అర్థం చేసుకున్న మేధావి అని అన్నారు. విద్యార్థి దశలోనే విద్యార్థుల హక్కుల కోసం పోరాడారు, ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం పోరాడి అరెస్ట్ అయిన గొప్ప నాయకుడని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు, అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన నిరంతరం గొంతు ఎత్తారని, లౌకికవాదం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ఆయన కృషి చేశారని గుర్తు చేశారు. ఉత్తమ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సమయంలో కూడా ఆయన తన వాదనను ఎంతో స్పష్టంగా, ఆధారాలతో సహా వినిపించారని, లౌకిక ప్రజాస్వామ్య శక్తుల ఐక్యత కోసం ఆయన చేసిన కృషి ప్రత్యేకంగా గుర్తుండి పోతుందని అన్నారు. అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారిని నిజంగా స్మరించుకోవడం అంటే కేవలం మనం ఆయన చిత్రపటానికి పూలమాల వేయడం కాదు. ఆయన చూపిన మార్గంలో ప్రజా సమస్యలపై పోరాటం, కార్మిక, కర్షక ఐక్యతను బలోపేతం చేయడం, ప్రజాస్వామ్యాన్ని మ రియు లౌకిక విలువలను కాపాడటం అని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, ఉష్కాగుల శ్రీను, ఎండి ఖయ్యూం, కందగట్ల ఆనంద్, పర్ని ధర్మ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బావండ్లపల్లి స్వామి, ఎండి రేష్మ, చికూరు ఈ దయ,రాములు, చంద్రయ్య, పల్లె శివ, పాల్గొనడం జరిగింది..

# పద్మశాలి ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మానం



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 12** హైదరాబాద్ రాజ్ మొపల్లాలో అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్ర్మం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ గోశిక వినయ్ కుమార్, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పద్మశాలి ప్రజాప్రతినిధులను సంఘం నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సమాజ అభివృద్ధి, చేనేత రంగ పరిరక్షణ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యాభివృద్ధి వంటి అంశాలపై పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో మరింత ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని పలువురు నాయకులు వివరించారు.చౌటుప్పల్ నుంచి ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొనడం పట్ల పద్మశాలి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సమాజ సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన పద్మశాలి నాయకులు, ప్రజాప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

**- పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పరిశోధనకు పట్టా ప్రదానం**



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ , సెప్టెంబర్ 12:** ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పరిశోధన పూర్తి చేసిన కొమ్ము శేఖర్ మాదిగకు డాక్టరేట్ పట్టా లభించింది. ఈ నెల 8న ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో ఓయూ ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథిగా హాజరైన భారత్ బయోటెక్ ఫౌండర్, ఛైర్మన్ పద్మభూషణ్ డాక్టర్ కృష్ణ ఎం. ఎల్లా, ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం చేతుల మీదుగా శేఖర్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు.పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్ వై. పార్థసారథి పర్యవేక్షణలో 'కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ మునిసిపల్ కార్పొరేటర్స్ అండ్ కౌన్సిలర్స్ టువర్డ్స్ అర్బన్ గుడ్ గవర్నెన్స్: ఎ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై నిర్వహించిన పరిశోధనకు ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.సామాజిక న్యాయం కోసం మూడు దశాబ్దాలకు పైగా ఉద్యమిస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మార్గదర్శకత్వంలో కొనసాగుతున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్‌లో శేఖర్ కీలక నాయకుడిగా పనిచేశారు. ఓయూ అధ్యక్షుడిగా, పలు జిల్లాల ఇన్‌చార్జిగా సేవలందించిన ఆయన ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.సూర్యాపేట జిల్లా, సూర్యాపేట మండలం యర్కారం గ్రామానికి చెందిన కొమ్ము సరోజ--అంజయ్య దంపతులకు జన్మించిన శేఖర్ చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంచుకున్నారు. స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి వరకు, అనంతరం ఎల్బీనగర్‌లో పదో తరగతి, ఇబ్రహీంపట్నంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేశారు. నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతున్న సమయంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా చురుకుగా పాల్గొన్నారు.తదుపరి ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసి, సామాజిక న్యాయ ఉద్యమంలో కొనసాగుతూనే ఉన్నత విద్యపై దృష్టి సారించారు. పీహెచ్‌డీ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ సాధించారు.డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగా తనకు స్ఫూర్తినిచ్చిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు, పరిశోధన పూర్తిచేయడంలో సహకరించిన ప్రొఫెసర్ వై. పార్థసారథితో పాటు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధ్యాపకులు, సిబ్బందికి శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు ఓయూ అధ్యాపకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.



# పర్యావరణహిత గణేష్ విగ్రహాల పంపిణీ



**కాప్రా, వార్త మిర్రర్ , సెప్టెంబర్ 12**: లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320-హెచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి పర్యావరణహిత గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.డిస్ట్రిక్ట్ సెక్రటరీ--గ్లోబల్ కాజెస్ లయన్ రాంబాబు, పి ఎం జె ఎఫ్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్, విద్యుత్, మున్సిపల్, రెవెన్యూ శాఖల సిబ్బందికి విగ్రహాలను అందజేశారు. ఈ ఏడాది డిస్ట్రిక్ట్ 320- హెచ్ పరిధిలో లయన్స్ సభ్యులు, అధికారులు, ప్రజలకు కలిపి సుమారు 2500 పర్యావరణహిత గణేష్ విగ్రహాలను పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి.... లయన్స్ సభ్యులు చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. కుషాయిగూడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, గణేష్ నిమజ్జనం సందర్భంగా పోలీస్ శాఖకు లయన్స్ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, లయన్స్ క్లబ్ హాస్పిటల్ ఛైర్మన్ కొత్త రామారావు మాట్లాడుతూ... సామాజిక అభివృద్ధికి, పేదల సంక్షేమానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని సేవా కార్యక్రమా లకు ప్రణాళిక చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ నాయకులు కోట వెంకట్ రెడ్డి, ఎం. మోహన్, బాలవాసి వెంకటేశ్వర్లు, పెద్ది శ్రీనివాస్, దివాకర్, పీవీ రమణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కి గౌడ్‌కు శుభాకాంక్షలు



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 12:** ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన మాజీ పార్లమెంట్ సభ్యుడు మధుయాష్కి గౌడ్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ అభినందించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నరేందర్ తదితరులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండలస్థాయి" తెలుగు పద్య పఠన పోటీలు




**వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 12** తెలుగు భాషా ఫోరం జగిత్యాల జిల్లా సూచనల మేరకు "సారంగాపూర్ మండలస్థాయి" తెలుగు పద్య పఠన పోటీలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సారంగాపూర్ నందు తేది 11-09-2026 నాడు నిర్వహించడం జరిగింది. అందులో జూనియర్ విభాగంలో ఎం.రిషిక 7వ తరగతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అర్పపల్లి., సీనియర్ విభాగంలో రక్షిత 10వ తరగతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అర్పపల్లి. ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపక కాబడినారు. రెండవ స్థానం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొనాపూర్ కు చెందిన ఏ. అశ్విక, పి.రూప ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సారంగాపూర్ మండల విద్యాశాఖాధికారి బి . కిషోర్, న్యాయనిర్ణేతలు గా ఎం సత్తయ్య, బి . శివప్రసాద్, వ్యవహరించారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన ఉపాధ్యాయులు జి . మహేందర్ ని అభినందించారు. ఈపద్యపఠన పోటీల ద్వారా విద్యార్థులలో పఠనాసక్తి, తెలుగు భాషపై మక్కువ పెంపొందించేందు దోహదపడుతుందని ఇలాంటి పోటీలు మరిన్ని నిర్వహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి బాధ్యులు మహేందర్, రమేష్, రామచంద్రమ్, గంగాధర్, సంధ్య, ప్రభాకర్ రెడ్డి, మోహన్ గారు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి

### - జీఓ నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్..
### అసెంబ్లీ ముట్టడి విజయవంతమైందన్న ఏబీవీపీ





**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 12:** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పాలిటెక్నిక్ విద్యావ్యవస్థకు నష్టం కలిగించే జీఓ నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి విజయవంతమైందని ఆ సంస్థ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థుల ఫీజు రీయిం బర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వేల కోట్ల రూపాయలకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం వాటిని విడుదల చేయడం లేదని ఆరోపించారు. పాలిటెక్నిక్ విద్యార్థు లు జీఓ నంబర్ 97ను రద్దు చేయాలని గత నెల రోజులుగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, కేసులు నమోదు చేయడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.అసెంబ్లీ ముట్ట డిని అడ్డుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలువురు ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు నిర్బంధించి, అరెస్టులు చేసినప్పటికీ కార్యక్రమాన్ని విజయవంతం చేశామని రాంబాబు తెలిపారు. విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడికి ముఖ్యమ ంత్రి బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలని, దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ప్రభ ుత్వం ఇప్పటికైనా విద్యారంగ సమస్యలపై దృష్టి సారించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని రాం బాబు హెచ్చరించారు.కార్యక్రమంలో ఏబీవీపీ సిటీ సెక్రటరీ పృథ్వీతేజ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు రాజు, శ్యామ్, దీపిక, మహేష్, జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్, హర్షవర్ధన్, విభాగ్ కన్వీనర్లు, జిల్లా కన్వీనర్లు, రాష్ట్ర కార్యసమితి సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి వినాయకులతో ...
# పర్యావరణానికి మేలు

**- డాక్టర్ రమేష్ సాగర్**
**-పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతిని పూజిద్దాం - సూదం శేఖర్ సాగర్**
**ప్రకృతితో పాటు పర్యావరణాన్ని కాపాడుదాం - బండారు మనుదీప్**



**హయత్ నగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వివేకానంద మెడికల్ సెంటర్ లో మట్టి గణపతి ప్రతిమలను తీసుకున్న సాగర్ కన్స్ట్రక్షన్ బిల్డర్ సూదం శేఖర్ సాగర్, భ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్, సీనియర్ పాత్రికేయులు గణేష్ సాగర్,భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ మాట్లాడు తూపర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య రహిత మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని సూచించారు వినాయక చవితి వేడుకలతో వాతావరణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వివరించాలని కోరారు పర్యావరణ పరిరక్షణ పై అనేక సంవత్సరాలుగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు

సాగర్ కన్స్ట్రక్షన్ బిల్డర్ సూధం శేఖర్ సాగర్ మాట్లాడుతూ
మన తెలంగాణ ప్రాంతంలో ఆది నుంచి జరుపుకునే పండుగలు అన్ని ప్రకృతిని కాపాడుకునేందుకే నని తెలిపారు. మొక్కలు నాటడమే ప్రకృతిని పరిరక్షించడం కాదని ప్రకృతితో పాటు పర్యావరణాన్ని చాపాడుకోవాలని అన్నారు

బ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్ మాట్లాడుతూ
పర్యావరణాన్ని పరిరక్షించడం మన ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని అన్నారు. మనం పీల్చే గాలి, త్రాగే నీరు, తినే ఆహారం అన్నీ మనకు ప్రకృతి నుంచి లభిస్తాయి కాబట్టి నేటి వినాయక చవితిని మట్టి గణపతులను పూజించి భావి తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు మనం కృషి చేయాలని అన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ గణేష్ సాగర్ మాట్లాడుతూ
1893లో బహిరంగ సభలకు, ర్యాలీలకు, అనుమతులేని రోజుల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలను బాలగంగాధర్ తిలక్ సారధ్యంలో నాడు ధార్మిక వేదికలను, రాజకీయ చైతన్యానికి, దేశం కోసం వినాయక చవితి నవరాత్రులను నాడు ఉపయోగించారు. నేడు మనం ఈ వినాయక చవితి నవరాత్రులను పర్యావరణ రక్షణకై, యువత గంజాయి, బెట్టింగులకు, చెడు వ్యసనాల లాంటి వ్యామోహాలకు యువత దరి చేరకుండా యువజన సంఘాలు వినాయక చవితి నవరాత్రులను వాడుకొని యువతని మోటివేషన్ చేయాలని తెలిపారు

## ఏ.ఐ సూపర్ ఉమెన్‌గా
# జాతరి సాయి సంతోషి ఎన్నిక.!

### ప్రశంస పత్రాన్ని అందించిన( ఏ.ఐ) అకాడమీ చైర్మన్ నిఖిల్ గుండా




**హయత్ నగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి**ఎల్ బి నగర్ హయత్ నగర్ (ఏ.ఐ) అకాడమీ లో సూపర్ ఉమెన్ గా జాతరి సాయి సంతోషి ఎన్నిక.! ప్రశంసా పత్రాన్ని అందించిన అకాడమీ చైర్మన్ నిఖిల్ గుండా వారి సందర్భంగా మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్స్ (ఏ.ఐ) సర్టిఫికెట్ పొందడం అనేది నేటి డిజిటల్ యుగంలో కెరీర్ బుద్ధికి ఒక అద్భుతమైన మార్గమని అన్నారు. టెక్నాలజీ రంగంలో ఉన్నవారైనా వారి నైపుణ్యాలను బట్టి ప్రభుత్వం మరియు ప్రముఖ సంస్థల నుండి సర్టిఫికెట్లు అందుకోవడం శుభ పరిమాణం అని అన్నారు. (ఏ ఐ )బేసిక్స్ ,జనరేటివ్, ప్రోడక్టివిటీ, టూల్స్ గురించి ఇందులో నేర్పుతారు. కోర్స్ పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ అధికారిక డిజిటల్ సర్టిఫికెట్లు లభిస్తాయి అని తెలిపారు

## వినాయక చవితి పండగ నిమజ్జన తేదీలను ప్రకటించిన బ్రాహ్మణ పురోహితుల సంఘం

**దేవరకొండ సెప్టెంబర్ 12 వార్త మిర్రర్:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల తేదీల ఖరారు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు వినాయక చ వితి నవరాత్రి ఉత్సవాలు శుభాకాంక్షలు తెలుపు తూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనంద ఉత్స వాలతో సంతోషంగా జరుపుకోవాలని గ్రామ పురో హితుల సలహాలు సూచనలు పాటిస్తూ శాంతి ఐక మత్యంతో సాంప్రదా య సంస్కృతినీ కాపాడుతూ మన ధర్మాన్ని పాటిస్తూ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని కోరుతూ దేవరకొండ నియో జకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ శర్మ శనివారం సమావేశంలో తెలిపారు. వినాయక చవితి తేదీ 14 సోమవారం నుండి 22 మంగళవారం వరకు జరుపుకొని తేదీ ఈనెల 23 న బుధవారం రోజున గణేష్ నిమజ్జనం ఆరోజు సాంప్రదాయ కోలాట భజన ల ద్వారా నిమజ్జనం జరుపుకోవాలని మన ధర్మాన్ని మన సంస్కృతిని కా పాడుతూ పండుగలను నిర్వహించుకోవాలని మం డపాల వద్ద భక్తి పాటలు భజనలు సంప్రదాయ సా ంస్కృతిక నృత్యాలు లాంటివి ఏర్పాటు చేసుకోవాలని సినిమా పాటలు ఇతర పాటలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరి గింది. దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సం ఘం గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి శర్మ కార్యనిర్వాహక అధ్యక్షులు గారపాటి భాస్కర శర్మ ప్రధాన కార్యదర్శి గంప శశి కుమార్ శర్మ కోశాధి కారి ఉప్పల శ్రీనివాస్ శర్మ కన్వీనర్ కురుమేటి వ ంశీకృష్ణ ఉపాధ్యక్షులు బహుగానం చంద్రశేఖర్ శర్మ బుద్ధ సాయి విశ్వనాధ్ శర్మ మరియు సురబి సత్య నారాయణ శర్మ కుర్మేటి బిక్షపతి శర్మసురభి ప్రభా కర్ శర్మ చింతలపల్లి శ్రీనివాస్ శర్మ పాల సదాశివ శర్మ దేరం జయప్రకాష్ శర్మ ఉప్పల శ్రీకాంత్ శర్మ ఘంటసాల సుబ్బయ్య శర్మ గొట్టిముక్కల గణేష్ శర్మ శ్రీనివాస్ శర్మ తదితర బ్రాహ్మణులు వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని వాలని ఆకాంక్షించారు

